# ఎవరు ఎక్కువ? ఎవరు తక్కువ?



ఈ చర్చకు ప్రధాన కారణం ప్రముఖ నిర్మాత శోభు యర్లగడ్డ చేసిన ఒక ట్వీట్. -సినిమా సక్సెస్ క్రెడిట్ ఎప్పుడూ దర్శకుడికే చెందుతుంది- అని ఆయన పేర్కొనడం టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారితీసింది. సూపర్ స్టార్ మహేష్ -దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం -వారణాసి-. ప్రస్తుతం సినిమా ఆన్ సెట్స్ లో ఉంది. కానీ సినిమాకు సంబంధించిన చర్చలు మాత్రం గ్లోబల్ రేంజ్‌లో జరుగు తున్నాయి. తాజాగా ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ ఎవరికి దక్కుతుందనే అంశంపై సోషల్ మీడియాలో క్రెడిట్ వార్ మొదలైంది. నెటిజన్లు, అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి తమ వాదనలను వినిపిస్తున్నారు. ఈ చర్చకు ప్రధాన కారణం ప్రముఖ నిర్మాత శోభు యర్లగడ్డ చేసిన ఒక ట్వీట్. -సినిమా సక్సెస్ క్రెడిట్ ఎప్పుడూ దర్శకుడికే చెందుతుంది- అని ఆయన పేర్కొనడం టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారితీసింది. సినిమా అనేది దర్శకుడి ఆలోచన నుంచి పుడుతుందని కథా గమనం నుండి ప్రతి ఫ్రేమ్ వరకు ఆయనే నిర్ణయిస్తారు కాబట్టి ఆ విజయానికి ఆయనే అసలైన కర్త అని శోభు అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజమౌళి అభిమానులకు బలాన్ని ఇచ్చాయి. అయితే మహేష్ అభిమానులు , మరికొందరు సినీ విశ్లేషకులు ఈ వాదనతో విభేదిస్తున్నారు. ఎంత పెద్ద దర్శకుడైనా? ఒక భారీ ప్రాజెక్టుకు స్టార్ హీరో ఇమేజ్ తోడైతేనే దానికి అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ వస్తుందని వాదిస్తున్నారు. హీరో బాడీ లాంగ్వేజ్, స్క్రీన్ ప్రెజెన్స్ , మేకోవర్ ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు. ఈ నేపథ్యంలో సక్సెస్‌లో హీరోకు కూడా సమానమైన వాటా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. రాజమౌళి సినిమాల విషయంలో ఈ చర్చ ఎప్పుడూ ఉంటుంది. రాజమౌళి ఒక బ్రాండ్ అని, ఆయన పేరు మీదనే బిజినెస్ జరుగుతుందని ఒక వర్గం అంటే? మహేష్ లాంటి ఇమేజ్ ఉన్న గ్లోబల్ స్టార్ తోడవ్వడం వల్లే ఈ సినిమాకు ఈ స్థాయి క్రేజ్ వచ్చిందని మరో వర్గం అంటోంది. సోషల్ మీడియాలో ఎస్ ఎస్ ఎంబీ 29కి పోటీగా పోటీగా ఎస్ ఎస్ ఆర్ 13 అనే హాష్ ట్యాగ్‌లు ట్రెండ్ అవ్వడం ఈ క్రెడిట్ వార్ తీవ్రతను తెలియజేస్తోంది.వాస్తవానికి సినిమా విజయం అనేది టీమ్ వర్క్. దర్శకుడు కథను చెబితే హీరో దానికి ప్రాణం పోస్తారు. రాజమౌళి తన విజన్ తో అద్భుతమైన లోకాన్ని సృష్టిస్తే మహేష్ తన నటనతో ఆ లోకంలో ప్రేక్షకులను లీనం చేస్తారు. స్టార్ హీరో లేకపోతే భారీ ఓపెనింగ్స్ రావడం కష్టం. అలాగే సరైన దర్శకుడు లేకపోతే స్టార్ హీరో ఉన్నా సినిమా నిలబడదని ఇండస్ట్రీ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రెడిట్ వార్ ఎలా ఉన్నా? రాజమౌళి -మహేష్ ల కలయిక తెలుగు సినిమా స్థాయిని ప్రపంచ దేశాల్లో మరో మెట్టు ఎక్కించడం ఖాయం. ఒకరిని తక్కువ చేసి మరొకరిని ఎక్కువ చూడటం కంటే? ఇద్దరి ప్రతిభ కలిస్తేనే -వారణాసి- వంటి అద్భుతాలు సాధ్యమవుతాయని గ్రహించాలి.

# అందాలతో మెస్మరైజ్ చేస్తున్న వేదిక!

**వేదికకు చీరకట్టులో మెరవడం కొత్తేమీ కాదు, కానీ తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి.**



టాలీవుడ్ లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి వేదిక, తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలతో అందరినీ అశ్చర్యపరుస్తోంది. వెండితెరపై అప్పుడప్పుడు కనిపిస్తున్నా, ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రం నిత్యం గ్లామర్ విందు చేస్తూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. తాజాగా లైట్ కలర్ పలుచని చీరలో ఆమె ఇచ్చిన వయ్యారమైన పోజులు ఇప్పుడు నెట్టింట సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. పట్టు వదలని విక్రమార్కుడిలా కెరీర్‌లో దూసుకుపోతున్న ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోషూట్ విశేషాలేంటో చూద్దాం. వేదికకు చీరకట్టులో మెరవడం కొత్తేమీ కాదు, కానీ తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటోలు మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి. లైట్ కలర్ ఉన్న పల్చటి చీరలో తన నడుము అందాలను చూపిస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్ల మతి పోగొడుతున్నాయి. ట్రెడిషనల్ లుక్‌లో కనిపిస్తూనే తనదైన స్టైల్‌లో గ్లామర్‌ను ఒలకబోయడం వేదికకే సాధ్యం. ఈ ఫోటోలు చూసిన అభిమానులు “అసలు ఈ అందం దేవకన్యకైనా సాధ్యమా?” అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆమెకున్న క్రేజ్ చూస్తుంటే సినిమాల కంటే ఈ ఫోటోషూట్‌లకే ఫ్యాన్ బేస్ ఎక్కువనిపిస్తోంది. ాశ్రీంశీ =ఘుఃం - స్టార్‌డమ్‌పై కరీనా షాకింగ్ స్టేట్మెంట్! అందం ఉన్నా అదృష్టం రాని నటి: అందం, అభినయం, గ్లామర్.. ఇలా హీరోయిన్‌కు కావాల్సిన అన్ని లక్షణాలు వేదికలో పుష్కలంగా ఉన్నాయి. కానీ పాపం, ఎందుకో ఈ అమ్మడికి సరైన హిట్ మాత్రం దక్కడం లేదు. బాలకృష్ణ ‘రూలర్’ వంటి చిత్రాల్లో నటించినా, ‘యక్షిణి’ వంటి వెబ్ సిరీస్‌లతో మెప్పించినా, స్టార్ హీరోయిన్ రేంజ్‌కు మాత్రం వెళ్లలేకపోయింది. అడపాదడపా సినిమాలు, సిరీస్‌లు చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటూనే ఉంది. అయినా సరే వేదిక ఎక్కడా నిరాశ చెందకుండా తెలుగుతో పాటు ఇతర భాషల్లో కూడా అవకాశాల కోసం విశ్వప్రయత్నాలు చేస్తోంది. గ్లామర్ తోనే అసలైన మ్యాజిక్: సినిమా విజయాలు పక్కన పెడితే, వేదిక తన గ్లామర్‌తోనే ఫేమస్ అయ్యిందని చెప్పవచ్చు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమె చేసే ఫోటోషూట్‌లు ఎప్పుడూ వైరల్ అవుతుంటాయి. బికినీ లుక్ నుండి ట్రెడిషనల్ సారీస్ వరకు ఏ డ్రెస్ వేసినా అది ఆమెకు అతికినట్టు సరిపోతుంది. ఇక ఆ నాజూకైన రూపం, మంత్రముగ్ధులను చేసే నవ్వు ఆమెకు పెద్ద ఎసెట్. సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకపోయినా, తన గ్లామర్ ఫోటోలతో ఫాలోయింగ్‌ను నిలబెట్టుకుంటూ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. నేహా శర్మ గ్లామర్ విందు! వేదిక కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం అటు ఇటుగా ఉన్నా, ఆమె మాత్రం పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడుతూనే ఉంది. ఈ చీరకట్టు ఫోటోలు చూస్తుంటే దర్శకుల కళ్లు కచ్చితంగా ఆమెపై పడతాయని, ఏదైనా ఒక పెద్ద హిట్ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. నటనకు స్కోప్ ఉన్న పాత్రల కోసం ఎదురుచూస్తున్న ఈ బ్యూటీకి భవిష్యత్తులో మంచి అవకాశాలు రావాలని కోరుకుందాం.ఇక ప్రస్తుతానికి మాత్రం సోషల్ మీడియాలో వేదిక అందాల జాతర కొనసాగుతూనే ఉంది.



# ‘ధురంధర్’తో పాకిస్తాన్ బిచ్చగాళ్ల అవస్థలు...!

ధురంధర్ సినిమా దేశంలో ఏ స్థాయిలో చర్చనీయాంశం అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత ఏడాదిలో వచ్చిన ధురంధర్ 1లో పాకిస్తాన్‌లో మన స్పై ఏజెంట్‌లు ఎలా పని చేస్తారు అనేది చూపించిన విషయం తెల్సిందే. ఇక ధురంధర్ 2 లో ఆ విషయాన్ని నెక్స్ట్ లెవల్‌కి తీసుకు వెళ్లి మరీ చూపించారు. అందుకే ధురంధర్ 2 వసూళ్లు ఆకాశమే హద్దు అన్నట్లుగా ఉన్నాయి. ఇప్పటి వరకు దాదాపు రూ.1500 కోట్ల వసూళ్లు నమోదు అయిన విషయం తెల్సిందే. లాంగ్ రన్ లో ఈజీగా రూ.2000 కోట్ల వసూళ్లు నమోదు కాబోతున్నాయి అంటూ బాక్సాఫీస్ వర్గాల వారు అంటున్నారు. ఓటీటీలో రావడానికి ఇంకా చాలా సమయం ఉంది. కనుక వసూళ్లు మరో రెండు మూడు వారాల పాటు కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇండియా మొత్తం ధురంధర్ గురించిన చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలో పాకిస్తాన్‌లో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. స్టార్‌డమ్‌పై కరీనా షాకింగ్ స్టేట్మెంట్! రణ్వీర్ సింగ్ ను ఇండియా స్పై ఏజెంట్‌గా దర్శకుడు ఆధిత్య ధర్ చూపించడం జరిగింది. ఇండియన్ స్పై లు ఎంతో మంది పాకిస్తాన్‌లో చాలా ఈజీగా జొరబడ్డారని, వారు అంతా కూడా వారి వారి పనుల్లో ఉన్నారని, అక్కడి వారితో కలిసి పోయారని ధురంధర్ సినిమా తర్వాత తేలిపోయింది. గతంలోనూ ఇండియన్ స్పై లు పాకిస్తాన్‌లో చాలా మంది ఉన్నారనే ప్రచారం జరిగింది. కానీ ధురంధర్ 2 సినిమా వచ్చిన తర్వాత పాకిస్తాన్ లో ఇండియన్ స్పై ల ఏరివేత ఎక్కువ అయిందట. ఇప్పటి వరకు ఒక్క ఇండియన్ స్పై ను పట్టుకోలేక పోయారు. కానీ ఆ దేశానికే చెందిన వారిని ఇండియన్ స్పై అంటూ ఇబ్బందులు పెడుతున్న ఘటనలు జరుగుతున్నాయట. రెండు మూడు రోజుల వేదింపుల తర్వాత వారు పాకిస్తాన్ వారే అని తెలుసుకుని, వారిని వదిలి పెడుతున్నారట. ఈ మధ్య కాలంలో ఇలాంటివి చాలా జరిగాయని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ాశ్రీంశీ =ఘుఃం - హీరోయిన్ల స్టార్ ఇమేజ్ కష్టాలు! పాకిస్తాన్‌లో ఇండియన్ స్పై... ఇటీవల సోషల్ మీడియాలో ఒక వీడియో బాగా వైరల్ అయింది. ఆ వీడియోలో పాకిస్తానీ ఆర్మీ జవాన్ లు రోడ్డు పక్కన నిద్రిస్తున్న బిచ్చగాళ్లను, ఇళ్లు లేని వారిని గన్ పెట్టి బెదిరిస్తూ మీరు నిజంగానే పాకిస్తానీలా అంటూ ప్రశ్నించడం చూడవచ్చు. ముఖ్యంగా బిచ్చగాళ్లను పాకిస్తాన్ ఆర్మీ, పోలీసు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. స్పై ఏజెంట్‌లు ఎక్కువగా బిచ్చగాళ్ల రూపంలో ఉంటారనే అభిప్రాయం ఉంది. మొదట బిచ్చగాళ్లుగానే స్పై ఏజెంట్‌లు ప్రస్థానం మొదలు పెడుతారు. అందుకే పాకిస్తాన్ ఆర్మీ వారు ఇప్పుడు బిచ్చగాళ్లను టార్గెట్ చేసిందనే విమర్శలు వస్తున్నాయి. నిజమైన స్పై ఏజెంట్‌లను పట్టుకోలేక పోతున్న పాకిస్తాన్ ఆర్మీ అధికారులు తమ వారినే పట్టుకుని, వీళ్లే స్పై ఏజెంట్‌లు అయ్యి ఉంటారు అన్నట్లుగా వారిని పట్టుకుని ఎంక్వౌరీ పేరుతో చిత్రవధలు చేస్తున్నారని స్థానిక మీడియాలోనూ కథనాలు వస్తున్నాయి. నేహా శర్మ గ్లామర్ విందు! రణ్వీర్ సింగ్ ధురంధర్ 2 కలెక్షన్స్... సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఎంత వరకు వస్తావం అనేది పక్కన పెడితే ఇండియన్ స్పై ఏజెంట్‌లను పట్టుకునేందుకు పాకిస్తాన్ ఆర్మీ ఈ మధ్య కాలంలో ఎక్కువ దృష్టి పెట్టింది అనే మాట వాస్తవం అని స్వయంగా ఆ దేశ అధికారులు చెబుతున్నారు. ప్రతి దేశంలోనూ ఇతర దేశాలకు చెందిన స్పై ఏజెంట్‌లు ఉండటం చాలా కామన్ విషయం. అయితే ఇండియన్ స్పై ఏజెంట్‌ల విషయంలో పాకిస్తాన్ ఎప్పుడూ చాలా సీరియస్‌గానే ఉంటుంది. అయినా కూడా పదుల కొద్ది ఇండియన్ స్పై ఏజెంట్‌లు పాకిస్తాన్ బోర్డ్ దాటారు. వారు అంతా కూడా అక్కడి విషయాలు తెలియజేస్తూ ఉన్నారు. భారత గూఢచారి అధికారి అజిత్ దోవల్ సైతం ఒకప్పుడు పాకిస్తాన్ లో స్పై గా చేశాడనే విషయం తెల్సిందే. ఆ స్థాయి అధికారిని గుర్తించలేని వారు ఇప్పుడు పాకిస్తాన్‌లో ఉన్న స్పై ఏజెంట్‌లను పట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగా పాకిస్తానీ బిచ్చగాళ్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మొత్తానికి ధురంధర్ సినిమా వల్ల పాకిస్తానీ బిచ్చగాళ్లు అవస్థలు పడాల్సి వస్తుందని సోషల్ మీడియాలో ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.

# స్టార్‌డమ్‌పై కరీనా షాకింగ్ స్టేట్మెంట్!



బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న కరీనా కపూర్ ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాల్లో నటించి దేశ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుంది స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. గత కొంత కాలంగా సెలెక్టీవ్‌గా సినిమాలు చేస్తున్న కరీనా తాజాగా ది ఫైనాన్షియల్ టైమ్స్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో స్టార్ డమ్‌పై కరీనా షాకింగ్ స్టేట్మెంట్ ఇచ్చి షాక్ ఇచ్చారు. స్టార్స్ వసూళ్లని రాబట్టలేకపోతే మనం రచయితలపై దృష్టి పెట్టాలి. సరికొత్త వినూత్నమైన ఆలోచనల కోసం అన్వేషించాలి- అంటూ బాంబ్ పేల్చారు. మోడ్రన్ సినిమాలో బాక్సాఫీస్ వసూళ్లని తెచ్చి పెట్టేది కేవలం స్టార్ పేరు మాత్రమే కాదని, బలమైన కథ, అందుకు తగిన కంటెంట్ అని పేర్కొన్నారు. 5 కోట్ల మంది ఫాలోవర్స్ ఉండటం సక్సెస్‌కు హామీని ఇవ్వలేదని, ఇప్పుడు స్టార్‌డమ్ నుంచి రచయితలు, ప్రతిభ, ప్రాముఖ్యతవైపు అందరి దృష్టి మళ్లుతోందన్నారు. అంతే కాకుండా స్టార్స్, స్టార్‌డమ్ గురించి కరీనా షాకింగ్ విషయాలని ఈ సందర్భంగా బయటపెట్టడం గమనార్హం. నా దృష్టిలో నో స్టార్స్... ఈ రోజుల్లో నా దృష్టిలో స్టార్స్ అనే వాళ్లు లేరు. ఉన్నది అంతా యాక్టర్లే. స్టార్ పవర్ ఇకపై బ్లాక్ బస్టర్‌లకు హామీ ఇవ్వలేదని కుండబద్దలు కొట్టారు. అంటే కథకు ప్రాధాన్యనిచ్చే సినిమాలకే ప్రేక్షకులు బాక్సాఫీస్ వద్ద పట్టం కడుతున్నారు. అందులో స్టార్స్ ఉన్నారా? లేరా అని చూడటం లేదు. కథబలమున్న సినిమాలే బాక్సాఫీస్ వద్ద ఆడుతున్నాయి. కోట్లు కొల్లగొడుతున్నాయి. రీసెంట్‌గా విడుదలైన సినిమాలే ఇందుకు చక్కని ఉదాహరణ. ఎలాంటి అంచనాలు లేకుండా కంటెంటే హీరోగా విడుదలై సంచలనం సృష్టిస్తున్న మూవీ -ధురంధర్-, ధురంధర్ 2-. ాశ్రీంశీ =ఘుఃం - టాప్ లేపుతున్న ‘చిరుత’ పిల్ల.. నేహా శర్మ గ్లామర్ విందు! కరీనా మరిన్ని విశేషాలు ఈ సందర్భంగా పంచుకున్నారు. సోషల్ మీడియాలో స్టార్లకు ఉండే ప్రజాదారణ, పాపులారిటీ బాక్సాఫీస్ విజయంగా మారదని, స్టార్‌డమ్ కంటే ఆసక్తికర కథలు, అబ్బుర పరిచే స్క్రిప్ట్‌లకే ప్రాధాన్యత ఉంటుందని కరీనా కపూర్ బలంగా వాదిస్తున్నారు. కరీనాకు ఇప్పుడు 45 ఏళ్లు. ఈ వయసులో మహిళా ప్రధాన కంటెంట్ నేపథ్యంలో రూపొందిన -క్రూ- మూవీతో బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా వంద కోట్లకు పైనే ఈ సినిమాతో రాబట్టి ఔరా అనిపించారు. కుర్రాళ్లకు ఫుల్ ట్రీట్! ఇండస్ట్రీలో బంధుప్రీతి... ఈ సందర్భంగా కరీనా కపూర్ మరో ముఖ్యమైన విషయాన్ని స్పష్టం చేశారు. ఇకపై తన స్టార్ డమ్‌తో కాకుండా తాను నటించే పాత్రలతో, తన ప్రతిభతో గుర్తింని పొందాలనుకుంటున్నట్టుగా వివరించారు. ఇండస్ట్రీలో బంధుప్రీతి ఒక్క సినిమా అవకాశాన్ని అందించగలదు కానీ కఠోర శ్రమ, ప్రతిభ, ప్రేక్షకుల ఆమోదం మాత్రమే కెరీర్‌ను డిసైడ్ చేస్తాయని తాను నమ్ముతున్నానని తెలిపారు. కరీనా స్టార్‌డమ్‌పై ఇచ్చిన స్టేట్మెంట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రాబోయే సినిమాలు.. జోష్ తీసుకొస్తాయా?



ఫుట్ ఫాల్స్ తో థియేటర్లు వెలవెలబోయాయి. అయితే ఇప్పుడు ఏప్రిల్ విడుదలల జాబితా చూస్తే బాక్సాఫీస్ మళ్లీ కళకళలాడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సంక్రాంతి తర్వాత టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కొంతకాలంగా నెలకొన్న నిరాశకు ముగింపు పలికి ఏప్రిల్ నెల సినీ పరిశ్రమకు కొత్త ఉత్సాహాన్ని తీసుకురానుందా?.. ఇప్పుడు అదే విషయం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. జనవరి చివరి వారం నుంచి మార్చి వరకు విడుదలైన చిన్నా, పెద్దా చిత్రాలు ఆశించిన స్థాయిలో వసూళ్లు రాబట్టకపోవడంతో డిస్ట్రిబ్యూటర్లు, థియేటర్లు యాజమాన్యాలు తీవ్ర నిరాశ ఎదుర్కొన్నారు. తక్కువ ఫుట్ ఫాల్స్ తో థియేటర్లు వెలవెలబోయాయి. అయితే ఇప్పుడు ఏప్రిల్ విడుదలల జాబితా చూస్తే బాక్సాఫీస్ మళ్లీ కళకళలాడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటగా ఏప్రిల్ రేసును బైకర్ సినిమా ప్రారంభించనుంది. ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా నటిస్తున్న ఆ హై వోల్టేజ్ రేసింగ్ డ్రామాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. అదే రోజు మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మిస్తున్న రాకాస కూడా విడుదలకు సిద్ధమవుతోంది. ఆ రెండు చిత్రాలకు పాజిటివ్ టాక్ వస్తే, ఏప్రిల్ మొదటి వారం నుంచి బాక్సాఫీస్ వద్ద సందడి మొదలయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ 10న పాన్ ఇండియా స్థాయిలో టాలెంటెడ్ హీరో అడవి శేష్ నటించిన డెకాయిట్ విడుదల కానుంది. అడ్వెంచర్ థ్రిల్లర్ గా రూపొందిన ఆ చిత్రంపై సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. అదే రోజు తమిళ చిత్రం తెలుగులో డబ్ అయ్యి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఏప్రిల్ మధ్యలో చిన్న, మీడియం రేంజ్ సినిమాల పోటీ ఎక్కువగా కనిపించనుంది. ఏప్రిల్ 17న నాగశౌర్య నటించిన బ్యాడ్ బాయ్ కార్తీక్, కిరణ్ అబ్బవరం నిర్మిస్తున్న తిమ్మరాజు పల్లి టీవీ, అలాగే తిరువీర్ నటించిన పాపం ప్రతాప్ సినిమాలు ఒకే రోజు విడుదలవుతూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించనున్నాయి. ఏప్రిల్ 23న మలయాళ డబ్బింగ్ చిత్రం పేట్రియాట్ విడుదలకు సిద్ధమవుతోంది. అయితే అసలైన బాక్సాఫీస్ పోరు మాత్రం నెలాఖరులో ఉండనుంది. అందరి దృష్టి మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న పెద్దిపై ఉంది. ఆ చిత్రం ఏప్రిల్ 30న విడుదల కానుండగా.. బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించే అవకాశం ఉందని అంతా భావిస్తున్నారు. ఇప్పటికే ఆ సినిమాకు సంబంధించిన గ్లింప్స్, పాటలు మంచి రెస్పాన్స్ అందుకోవడంతో అంచనాలు మరింత పెరిగాయి. అయితే ఆ సినిమా వాయిదా పడే అవకాశం ఉందని వార్తలు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఏదేమైనా గత రెండు నెలల నిరాశ తర్వాత ఏప్రిల్ టాలీవుడ్ కు మళ్లీ ఊపిరి పోసే నెలగా మారే అవకాశం ఉంది. వరుసగా విడుదలవుతున్న చిత్రాలు పాజిటివ్ టాక్ సాధిస్తే, థియేటర్లు మళ్లీ ప్రేక్షకులతో కళకళలాడే ఛాన్స్ ఉంది. మరి ఏప్రిల్ నెలలో రిలీజ్ అవుతున్న చిత్రాలు ఎలాంటి రిజల్ట్ అందుకుంటాయో వేచి చూడాలి.